ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
17-10-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 42 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

# ఏపీలో లిక్కర్ ధరలు



✍ జయభేరి, విజయవాడ, అక్టోబరు 16:

ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చినట్లుగానే.. కూటమి సర్కార్ పాత మద్యం పాలసీని రద్దు చేసి.. కొత్త మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ షాపులు దక్కించుకునేందుకు ఓ రేంజ్‌లో అప్లికేషన్స్ వచ్చాయి. లాటరీ ద్వారా షాపుల కేటాయింపు కూడా జరిగింది. బుధవారం నుంచి కొత్త షాపులు ఓపెన్ అయ్యాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ప్రీమియం బ్యాండ్స్ అందుబాటులోకి వచ్చాయి. ఏపీలో కొత్త మద్యం ధరలపై తాజాగా స్పష్టత వచ్చింది.రాయల్ ఛాలెంజర్స్ విస్కీ క్వార్టర్ రూ.230, 8 PM విస్కీ క్వార్టర్ రూ.230, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ క్వార్టర్ రూ.150, Mc Dowwels No1 విస్కీ క్వార్టర్ క్వార్టర్ రూ.180, హార్సెస్ సెలెక్టెడ్ విస్కీ 180 ఎం.ఎల్ రూ. 130 ఉంది. ఇదే బ్రాండ్ 750 ఎం.ఎల్ రూ. 750 గా రేటు నిర్ణయించారు. నేవీ బ్లూ క్లాసిక్ విస్కీ ధర.. 180 ఎం.ఎల్ రూ. 150, ఓల్డ్ టైమర్ బ్లూ క్లాసిక్ విస్కీ రేటు రూ. 750 ఎం.ఎల్ రూ. 490 ఉంది. బ్రాండ్‌ను బట్టి రేట్స్ ఉన్నాయి..బ్రాందీ విషయానికి వస్తే.. మాన్సిన్ హౌస్ క్వార్టర్ రూ.240, కైరోన్ రేర్ బ్రాందీ 180 ఎం.ఎల్ ధర రూ.. 300గా ఉంది. నెపోలియన్ సెయింట్ బ్రాండ్ విస్కీ ధర 750 ఎం.ఎల్.. రూ. 1180గా నిర్ణియంచారు. ఇక వోడ్కా మ్యాజిక్ మూమెంట్స్ క్వార్టర్ రూ.230, ఓల్డ్ మంక్ రమ్ము క్వార్టర్ రూ. 230 గా ఫైనల్ చేవారు. బీర్ల విషయానికి వస్తే.. కింగ్ ఫిషర్ Splendid స్ట్రాంగ్ బీర్ రూ. 200, కింగ్ ఫిషర్ స్ట్రోమ్ రీగల్ స్ట్రాంగ్ బీర్ రూ.220.. ఇలా మద్యం ధరలు ఉన్నాయి. రమ్ సెక్షన్ విషయానికొస్తే.. ఓల్డ్ మంక్ స్పెషల్ XXX రేర్ రమ్ 180 ఎం.ఎల్ ధర.. రూ. 230గా నిర్ణయించారు. వైన్ సెగ్మెంట్స్ లో ఫ్రాతెల్లి షిరాజ్ 180 ఎం.ఎల్.. రూ. 410గా ఉంది.



...మిగతాది 2లో

## నైరుతి పవనాల ఎఫెక్ట్..
# వానలు పడే అవకాశం

నైరుతి రుతుపవనాలు మన దేశం నుంచి ఉపసంహరించుకున్నాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రక్రియ మంగళవారంతో పూర్తయింది. అదే సమయంలో ఆగ్నేయ ద్వీపకల్ప భారతదేశంలో అక్టోబర్ 15న ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైంది. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో గుర్తించిన అల్పపీడనం నేడు వాయుగుండంగా మారుతోంది. అల్పపీడనం రాగల 24 గంటల్లో పశ్చిమ- వాయువ్య దిశగా పయనించి వాయుగుండముగా నైరుతి బంగాళాఖాతములో బలపడే అవకాశం ఉందని వాతారణశాఖ అధికారులు తెలిపారు. ఈ వాయుగుండము మరో 24 గంటల్లో పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వైపు ప్రయాణించనుంది.

# రేవంత్ పై మోడీకి ఫిర్యాదు




2 లో

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16:

రాష్ట్ర ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డి పై తెలంగాణ గ్రూప్స్ అభ్యర్థులు ప్రధాని మోదీకి ఫిర్యాదు చేశారు. ఈ మెయిల్ ద్వారా అభ్యర్థులు ప్రధాని మోదీకి ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం అని గ్రూప్స్ అభ్యర్థులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందని అభ్యర్థులు ఆరోపించారు. రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూ కొత్త ఆర్డినెన్స్ తీసుకురావడంతో పాటు జీవో నెంబర్ 29 ని అక్రమంగా తీసుకొచ్చి ఎస్సీ మరియు ఎస్సి విద్యార్థులకు రిజర్వేషన్లు తొలగించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, వర్గీకరణ చేపట్టకుండా అక్రమంగా వ్యవహరిస్తోందని ప్రధాని మోదీ దృష్టికి తీసుకొచ్చారు. గ్రూప్ 1 పరీక్షకు మహిళా రిజర్వేషన్ పరిగణలోకి తీసుకోవడం లేదని ప్రస్తావించారు. అక్రమ చర్యల ద్వారా అనేకమంది స్థానికేతర విద్యార్థులను ఆహ్వానించారని, గౌరవ హైకోర్టు న్యాయమూర్తి పుల్లా కార్తిని అధికారం, డబ్బుతో తారుమారు చేసి ప్రభావితం చేసి తీర్పును మార్చారని ఫిర్యాదులో సంచలన విషయాలు వెల్లడించారు. ఈ పరిణామాలన్నీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి అసమర్థమైన కాంగ్రెస్ మిత్రులతోని ప్రభుత్వం విద్యార్థుల జీవితంతో ఆడుకుంటుందని విద్యార్థులు తమ ఆవేదన

...మిగతాది 2 లో



2 లో

# చంద్రబాబుకు క్లీన్ చిట్

✍ జయభేరి, విజయవాడ, అక్టోబరు 16:

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ తాజాగా కొన్ని సంస్థల ఆస్తులు జప్తు చేసినట్లుగా ప్రకటన విడుదల చేసింది. ఆ స్టేట్‌మెంట్‌లో చంద్రబాబు ప్రస్తావన లేదు. స్కిల్ కేసు అంటే.. అందరికీ చంద్రబాబు అరెస్టే గుర్తుకు వస్తుంది. ఆ కేసులో ఈడీ కూడా నోటీసులు జారీ చేసిందని ఆరోపిస్తూ సీఐడీ కేసులు పెట్టింది. ఆయనకు కనీసం నోటీసులు ఇవ్వకుండా ఓ అర్ధరాత్రి అరెస్టు చేసి జైలుకు పంపారు. యాభై మూడు రోజుల తర్వాత బెయిల్ వచ్చింది. ఆ కేసులో సీఐడీ ఒక్క రూపాయి అక్రమ లావాదేవీ చూపించలేకపోయిందని బెయిల్ ఇచ్చిన సమయంలో హైకోర్టు స్పష్టం చేసింది. ఆ కేసులోతాజాగా ఈడీ చేసిన ప్రకటన మరింత కీలకంగా మారింది. స్కిల్ కేసులో ఈడీ షెల్ కంపెనీలకు నిధుల మళ్లింపుపై విచారణ జరిపింది. గతంలోనే నలుగురిని అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేసింది. దర్యాప్తు ప్రభుత్వం నుంచి సీమన్స్ కంపెనీకి వచ్చిన నిధుల్ని షెల్ కంపెనీలకు మళ్లించారు నిందితులు. పన్నులు ఎగ్గొట్టడానికి ఇలా చేశారని ఈడీ ఆరోపణ. శేఖర్ బోస్, ముకుల్ అగర్వాల్, సురేష్ గోయల్, వికాస్ వినాయక్‌లను ఇప్పటికే విచారించింది ఈడీ. షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి రూ.241 కోట్లను మళ్లించారని ఈడీ

...మిగతాది 2 లో



# జమ్మూ కశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా

✍ జయభేరి, శ్రీనగర్, అక్టోబరు 16:

10 ఏళ్ల తర్వాత జమ్మూకశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ కాశ్మీర్ ఉప ముఖ్యమంత్రిగా సురేంద్ర చౌదరి నియమితులయ్యారు. వీళ్లతోపాటు మరో నలుగురు మంత్రులు కూడా ప్రమాణం చేశారు. జావేద్ దార్, సకీనా ఇట్టు, జావేద్ రాణా, సతీష్ శర్మ ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 2024లో నౌషేరా స్థానం నుంచి సురేంద్ర చౌదరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రైనాపై విజయం

...మిగతాది 2 లో



2 లో

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీవాళి

న్యూఢిల్లీ, అక్టోబరు 16:

దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు & పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న తీపి కబురు రానే వచ్చింది. డియర్‌నెస్ అలవెన్స్ పెరిగింది. ఇవాళ జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదార్ల కోసం కరవు భత్యాన్ని పెంచడం ఆ నిర్ణయాల్లో ఒకటి. ఇది, సుమారు 49 లక్షల మంది ఉద్యోగులు & 60 లక్షల మంది పింఛనుదార్లకు లబ్ధి చేకూర్చే విషయం.మన దేశంలో, పెరుగుతున్న ద్రవ్యోల్బణం) ప్రభావం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లపై పడకుండా చూసేందుకు, కేంద్ర ప్రభుత్వం తన ప్రస్తుత సిబ్బందికి డియర్‌నెస్ అలవెన్సును, పెన్షనర్లకు డియర్‌నెస్ రిలీఫ్‌ను (DR) ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వంతో పాటు అన్ని



# స్వచ్ఛ భారత్ నిధులు పెంచాలి

- గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కూడా రీజనల్ రింగ్ రోడ్డు
- కేంద్ర మంత్రులను కోరిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

✍ జయభేరి, న్యూ ఢిల్లీ, అక్టోబర్ 16:

రీజనల్ రింగ్ రోడ్డు గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కూడా నలభై కిలోమీటర్ల రేడియస్ లో నిర్మాణం చేపట్టాలని, బదితులలు నష్టపరిహారం పెంచాలని కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ గడ్కారీని కోరినట్లు

...మిగతాది 2 లో



# వయనాడ్ నుంచి బరిలోకి ప్రియాంక

✍ జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 16:

మరో కీలక ఎన్నికల సమరానికి నగారా మోగింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీలతో పాటు కీలకమైన వయనాడు లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. నవంబర్ 13న వయనాడు పార్లమెంట్ స్థానానికి ఎన్నిక నిర్వహించనున్నట్టు ఈసీ ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పాటు నవంబర్ 23న వయనాడు ఉప ఎన్నికకు సంబంధించిన ఓట్ల


...మిగతాది 2 లో

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు..

- తులం గోల్డ్ రూ.78వేలు

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 16:

పసిడి కొనుగోలు దారులకు మరోసారి షాకిచ్చాయి బంగారం ధరలు. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో బంగారం కొనాలంటే సామాన్య ప్రజలు భయపడుతున్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి ధరలు మరోసారి పెరిగాయి.



2 లో

మొదటిపేజీ తరువాయి

## వానలు పడే అవకాశం

ఉపరితల ఆవర్తనం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంలో సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు వరకు విస్తరించి ఉంది. ఇది ఎత్తుకు వెళ్లేకొద్ది నైరుతి దిశగా వంగి ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనన్నాయి. ఏపీకి రెడ్ అలర్ట్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్ లను భారత వాతావరణశాఖ జారీ చేసింది. రాయలసీమలోని వైఎస్సార్ జిల్లా, అన్నమయ్య, తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లాలతో పాటు ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు భారీ వర్ష సూచనతో రెడ్ అలర్ట్ జారీ చేసి ప్రజలతో పాటు అధికారులను అమరావతి వాతావరణ కేంద్రం అప్రమత్తం చేసింది. లోతట్టు ప్రాంత ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బాపట్ల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. దాంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఏపీలోని మిగతా జిల్లాలైన ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలకు మోస్తరు వర్ష సూచనతో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు రెండు రోజులపాటు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని అధికారలు హెచ్చరించారు.

తెలంగాణలో కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో బుధవారం నాడు నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. రాత్రి ఆదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలో పలుచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాల పడతాయి. తెలంగాణలో గురువారం నాడు కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, హైదరాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## చంద్రబాబుకు క్లీన్ చిట్

చెబుతోంది. ఇప్పటికే డిజైన్ టెక్‌కి సంబంధించిన రూ.31.20 కోట్ల ఆస్తులు జప్తు చేశారు. ఈ మేరకు ఈడీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈడీ తాజా విచారణ తర్వాత చంద్రబాబుకు ఈ అంశంలో ఎలాంటి ప్రమేయం లేదని స్పష్టమయినట్లయిందని టీడీపీ వర్గాలంటున్నాయి. ఈడీ విచారణ ప్రకారం.. నిధుల డైవర్షన్ విషయంలో చంద్రబాబు ప్రమేయం లేదని .. వినాయక్ ఖాన్వెల్కర్, సుమన్ బోస్, వంటి వారు బోగస్ ఇన్వాయిస్‌లు సృష్టించి ఈ పనికి పాల్పడ్డారని అనకోవచ్చుచు. ప్రెస్ నోట్‌లో కూడా అదే చెప్పారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా ఈడీ స్టేట్ మెంట్ లో లేదు. మొత్తం వ్యవహారంలో చంద్రబాబుకు కానీ ఆయన కు సంబంధించిన వారికి డబ్బులు అందినట్లుగా ఎక్కడా చెప్పలేదు. అంటే ఈ వ్యవహారంలో చంద్రబాబు ప్రమేయం ఉన్నట్లుగా ఈడీ గుర్తించలేదని అర్థం చేసుకోవచ్చు. అయితే ఆయా కంపెనీలు షెల్ కంపెనీల ద్వారా మళ్లించిన సొమ్ము మళ్లీ చంద్రబాబుకు చేరిందని సీఐడీ ఆరోపించింది. చివరికి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చాయని కూడా వాదించారు. అయితే అనూహ్యంగా తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లు వెలుగులోకి వచ్చాయి. టీడీపీకి స్కిల్ కేసులో ఉన్న ఒక్క కంపెనీ కూడా విరాళివ్వలేదు. ఇప్పుడు చంద్రబాబుపై సీఐడీ అధికారులు ఆధారాల్లేకుండా తప్పుడు కేసులు పెట్టినట్లుగా రుజువు అయిందని టీడీపీ వర్గాలు వాదిస్తున్నాయి.

## రేవంత్ పై మోడీకి ఫిర్యాదు

వ్యక్తం చేశారు. గౌరవ ప్రధాని గారు ఈ విషయంలో జోక్యం చేసుకొని విద్యార్థులకు సరైన న్యాయం అందించడంలో మీ వంతు సహాయం చేయాలని తెలంగాణ గ్రూప్స్ అభ్యర్థులు ఆ ఈమెయిల్లో మోడీకి ఫిర్యాదు చేశారు.

**ఈ 21 నుంచి తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్**

తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష రాయనున్న అభ్యర్థులకు రాష్ట్ర హైకోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి పరీక్షలను యథాతథంగా నిర్వహించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రూప్ 1 వాయిదాపూ దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టేసింది. తెలంగాణలో గ్రూప్ వన్ మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈ 21 నుంచి గ్రూప్ 1 మెయిన్స్ ఉన్న వేళ వాయిదా వేయాలన్న పిటిషన్లను కోర్టు కొట్టివేసి నిర్వహణకు లైన్ క్లియర్ చేసింది. అక్టోబర్ 21 నుంచి నిర్వహించనున్న గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు ఏ ఆటంకం లేకుండా హైకోర్టు తీర్పు వెల్లడించింది. యథావిధిగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. ప్రిలిమ్స్ పై అభ్యంతరాలు ఉన్నాయని, రిజర్వేషన్లకు సంబంధించి జీవో 33 సహా పలు అంశాలపై అభ్యర్థులు పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ ఇదివరకే విచారణ పూర్తి చేసిన హైకోర్టు మంగళవారం తీర్పును వెల్లడించింది. తెలంగాణ హైకోర్టు గ్రూప్ 1 ప్రిలిమ్స్ పై వేసిన పిటిషన్లుడిస్మిస్ చేస్తూ మెయిన్స్ పరీక్షకు అడ్డంకులు తొలగించింది. అక్టోబర్ 21 నుంచి వారం రోజుల పాటు తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. అక్టోబర్ 14న మెయిన్స్ హాల్‌టికెట్లు టీజీపీఎస్సీ విడుదల చేసింది. అధికారిక వెబ్ సైట్ లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీవాళి

రాష్ట్ర ప్రభుత్వాలు కూడా DA, DR ప్రకటిస్తుంటాయి. కేంద్ర ప్రభుత్వం డియర్‌నెస్ అలవెన్స్ & డియర్‌నెస్ రిలీఫ్‌ను 3 శాతం పెంచింది. పండుగల సమయంలో ప్రభుత్వోద్యోగులు సంతోషంగా ఉండేలా నిర్ణయం తీసుకుంది. ఇవాళ జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కేంద్ర ఉద్యోగుల డీఏను 3 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 50 శాతం కరవు భత్యం తీసుకుంటున్నారు. 3 శాతం పెంపును కూడా కలిపితే, వచ్చే నెల నుంచి 53 శాతం డీఏను అందుకుంటారు. ప్రభుత్వ ఉద్యోగులు & పెన్షనర్లు వారి అక్టోబర్ జీతం & పెన్షన్‌లో భారీ పెరుగుదలను అందుకుంటారు. ఎందుకంటే, డియర్‌నెస్ అలవెన్స్ ఈ ఏడాది జులై 01 నుంచి వర్తిస్తుంది. కాబట్టి, డియర్‌నెస్ అలవెన్స్ మరియు డియర్‌నెస్ రిలీఫ్ రెండింటికీ అర్హులైన వారికి జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల బకాయిలను కూడా సర్కారు అందిస్తుంది. దీపావళి టైమ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంచడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది దీపావళిని మరింత గ్రాండ్‌గా జరుపుకుంటామని చెబుతున్నారు. ఈ నెలాఖరులో, అక్టోబర్ 31న దీపావళి పండుగ ఉందికోస్టల్ షిప్పింగ్ బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది. కోస్టల్ షిప్పింగ్ బిల్లు 2024ద్వారా దేశంలోని సముద్ర తీర ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుంది. రబీ పంటల కనీస మద్దతు ధర (MSP) పెంపునకు కేంద్ర మంత్రివర్గ సమావేశం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 6 రకాల రబీ పంటల MSPని 2 శాతం నుంచి 7 శాతం వరకు పెంచారు. గోధుమల కనీస మద్దతు ధరను గరిష్ఠంగా పెంచారు.

## మళ్లీ పెరిగిన బంగారం

దీంతో మార్కెట్ లో తులం గోల్డ్ రూ.78వేలకు చేరువైంది.హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముగల(తులం) బంగారం ధర రూ.450 పెరిగి రూ.71,400కు చేరుకుంది.ఇక, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.490 పెరిగి రూ.77,890గా కొనసాగుతోంది. అయితే, కేజీ వెండిపై రూ.100 తగ్గింది. దీంతో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.96,800గా ఉంది. హైదరాబాద్ అక్టోబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ );పసిడి కొనుగోలు దారులకు మరోసారి షాకిచ్చాయి బంగారం ధరలు. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో బంగారం కొనాలంటే సామాన్య ప్రజలు భయపడుతున్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి ధరలు మరోసారి పెరిగాయి. దీంతో మార్కెట్ లో తులం గోల్డ్ రూ.78వేలకు చేరువైంది.హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముగల(తులం) బంగారం ధర రూ.450 పెరిగి రూ.71,400కు చేరుకుంది.ఇక, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.490 పెరిగి రూ.77,890గా కొనసాగుతోంది. అయితే, కేజీ వెండిపై రూ.100 తగ్గింది. దీంతో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.96,800గా ఉంది.

# హైడ్రా కారణంగా భయానక వాతావరణం

**తెలంగాణ భవన్ లో నగర ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలతో మూసీ ప్రాజెక్టు పైన కేటీఆర్ సమావేశం నిర్వహించారు. తరువాత మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాల కారణంగా హైదరాబాద్ లో పేదలు దిగువ మధ్యతరగతి ప్రజలు సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రభుత్వం ఆనాలోచితంగా, ప్రణాళిక లేకుండా పేదలకు ఎవరూ అండగా లేరన్నట్లుగా దూకుడుగా వారి మీదకు వెళ్తోంది. మోడీ నోట్ల రద్దు చేసినప్పుడు ఏ విధంగా రకరకాల కారణాలు మారుస్తూ చెప్పారో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్దతి అవలంభిస్తోంది.**




జయభేరి, హైదరాబాద్ :

ఒక రోజు మూసీ సుందరీకరణ అంటారు. ఒక రోజు నల్గొండకు నీళ్లు అంటారు. ఒక రోజు రూ. లక్షా 50 వేల కోట్లు ఎక్కడివి అంటారు. ఒక రోజు డీపీఆర్ లేనే లేదంటారని అన్నారు. ఒక ప్రణాళిక, ఆలోచన లేకుండా ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వమే 50 ఏళ్ల క్రితమే పర్మిషన్లు ఇచ్చి ఇప్పుడు వాటిని కూలగొడతామని దుందుడుకుగా పోతామంటే కుదరదు. హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ విషయంలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారు.

హైడ్రాను పెద్ద, పెద్ద బిల్డర్లను బెదిరించేందుకే ఉపయోగిస్తున్నారని మేము నమ్ముతున్నాం. మూసీ పేరిట ఏ విధంగా లూటీ చేస్తున్నారో ప్రజల దృష్టికి తీసుకెళ్తాం. మూసీ కి సంబంధించి 100 శాతం మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను మేము రూ. 4 వేల కోట్లతో నిర్మించామని అన్నారు.

మూసీ శుద్ధి మేము చేశాం. దీంతో ఇక నల్గొండ జిల్లాకు వెళ్లే నీళ్లన్ని శుద్ధి చేసిన నీళ్లే వెళ్తాయి. దాని కోసం కొత్తగా ఖర్చు చేయాల్సిన పని లేదు. కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేట్ కు నీళ్లు తెచ్చేందుకు 11 వందల కోట్లు ఖర్చు చేయాలని మేము నిర్ణయం తీసుకున్నాం. ఇక రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. నల్గొండకు మంచి నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు మేము చేశాం. ఇక నల్గొండ కు నీళ్లు ఇచ్చే ఇష్టం లేదా అంటూ ముఖ్యమంత్రి గారు ఆరోపణలు చేయాల్సిన అవసరం లేదు. గతంలోనే మేము మూసీ సుందరీకరణ చేపట్టాలని సుధీర్ రెడ్డి ఛైర్మన్ గా ప్రయత్నం చేశాం. కానీ గరీబోళ్లకు అన్యాయం జరుగుతదంటే ఆ ప్రాజెక్ట్ వద్దని కేసీఆర్ చెప్పారు. మానవీయ ముఖ్యమంత్రి ఉంటే ఆ విధంగా నిర్ణయాలు ఉంటాయి. మూసీ సుందరీకరణ మేము కూడా చేశాం. కానీ ఒక్క పేదవాడి కడుపు కూడా కొట్టలేదు. మూసీ సుందరీకరణకు రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకో చెప్పాలి. 50 ఏళ్ల క్రితం పట్టాలిచ్చిన వారిని హైడ్రా పేరుతో కూల్చివేస్తామంటే కుదరదు, మీరు చేసిన తప్పునకు పేదలను బలి చేస్తారా? మీరే పట్టాలిచ్చి మీరే కూలగొడుతారా అని ప్రశ్నించారు. పేదలకు ఎవరు దిక్కు లేరన్నట్లుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు. హైదరాబాద్ లోని పేదలకు బీఆర్ఎస్ రక్షణ కవచంగా ఉంటుంది. రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డుగా మా నాయకులు ఉంటారు. మేము నిర్మించిన అన్ని ఎస్టీపీలను కూడా మా ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటిస్తామని అన్నారు.

మా ప్రభుత్వం ఉన్నప్పుడు నాలా డెవలప్ మెంట్ కార్యక్రమం తీసుకున్నాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలను కూడా సందర్శిస్తాం. హైడ్రా పేరుతో ప్రభుత్వం భయపెడుతున్న అన్ని ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు మేము భరోసా ఇస్తాం. అదే విధంగా ప్రభుత్వం చట్టాన్ని గౌరవించకపోతే మేము న్యాయపరంగా కూడా పోరాటం చేస్తాం. ఆర్ఎస్ లీగల్ సెల్ కు దాదాపు 450 మంది వచ్చి అండగా ఉండాలని కోరారు. మా పార్టీ లీగల్ సెల్ ను మరింత బలోపేతం చేస్తాం. లీగల్ సెల్ వాళ్లు చాలా కష్టపడి పనిచేస్తున్నారు. వారికి అభినందనలు. ఈ ప్రభుత్వం చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రజలను కబ్జాదారులు అంటున్న విధానాన్ని ఎండగడతాం, హైడ్రా కారణంగా భయానక వాతావారణం వచ్చింది. మొన్న హైడ్రా పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం నాయకులే కొట్టుకున్నారు. ఈ ప్రభుత్వ దిక్కుమాలిన పాలన కారణంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది. మాకు అప్పు పుట్టటం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అంటున్నారు. మీ ముఖ్యమంత్రే దివాళా కోరు మాటలు మాట్లాడితే అప్పులు ఎలా పుడుతాయి. నిర్మాణం కాదు విధ్వంసం చేస్తామంటే ఇలాంటి పరిస్థితే ఉంటుంది. బీజేపీ నాయకుల కన్నా ఎక్కువగా రేవంత్ రెడ్డి దేశ రక్షణ గురించి మాట్లాడుతున్నాడు. ఆయన మాటలు ఆశ్చర్యంగా అనిపించాయి. దేశ రక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది. ఏ మూసీ సుందరీకరణ అంటున్నావో, అదే ప్రాంతంలో 12 లక్షల చెట్లు నరికివేసి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఎలా న్యాయం చేస్తారు. గంగా నది పుట్టిన గంగోత్రి వద్ద 150 కిలోమీటర్లు ఎకో సెన్సిటివ్ జోన్ అంట. మరి మూసీకి కనీసం 10 కిలోమీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్ లేదా? మేమే కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లై ఓవర్లు కట్టాలని అనుకున్నాం. పర్యావరణం దెబ్బతింటుందంటే ఆ ప్రతిపాదనలను విరమించుకున్నాం. 2017 లో రాడార్ నిర్మాణం కోసం జీవో ఇచ్చినప్పటికీ పర్యావరణం దెబ్బ తింటుందంటే మేము ఆ జీవో ను తొక్కి పెట్టామని అన్నారు.

మేము జీవో ఇచ్చామని చెబుతున్నావ్. మేము చేసిన పనులన్నీ చేస్తున్నావా? రైతు బంధు, 24 గంటల కరెంట్, ఫించన్, పాలమూరు ఎత్తిపోతల మేము చేశాం. మరి నువ్వు వాటిని చేస్తున్నావా? మేము పర్యావరణ రక్షణ కోసం పనిచేశాం కాబట్టే ఇచ్చిన జీవోలను నిలిపివేశాం. రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీని ఒక్క మాట అనాలంటే దడ. అందుకే మనకు కేంద్ర బడ్జెట్ లో అన్యాయం జరిగినప్పటికీ అసెంబ్లీలో ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు.

జనవాసాలు లేని చోట పెట్టే రాడార్ కేంద్రాన్ని...తెలంగాణలో ఎందుకు పెట్టినట్లు? మూసీని పురిట్లోనే ఆగం చేసి కింద మాత్రం మంచి చేస్తామంటే ఎవరూ నమ్ముతారు. హైదరాబాద్ లో ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మా నాయకులంతా కలసికట్టుగా కదులుతాం. ప్రజలకు ఏమైనా ఇబ్బంది వస్తే మా ప్రజాప్రతినిధులను కలవండి. లేదంటే తెలంగాణ భవన్ కు రండి. మీకు న్యాయం తప్పకుండా జరగుతుంది. మా ఫార్మ్ హౌస్ లు చట్ట విరుద్ధంగా ఉంటే వాటిని కొట్టేయండి. మా ఫార్మ్ హౌస్ లు కూలగొడితే నీకు రాక్షస ఆనందం వస్తదంటే కూలగొట్టు. కానీ పేద ప్రజల జోలికి వెళ్లకు. పేద ప్రజలను ఆగం చేస్తామంటే వారి ఇళ్లు కూలగొడతామంటే ఊరుకోం, మేము అధికారంలోకి వచ్చే నాటికి ఉన్న బకాయి ఫీజు రీయింబర్స్ మెంట్ 2 వేల కోట్లను చెల్లించాం. ప్రభుత్వం అనేది కంటిన్యూ ప్రాసెస్. గత ప్రభుత్వ బకాయిలను చెల్లించాలి. రూ. 650 కోట్లు ఇస్తే సరిపోతుందని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తే దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుంది. గత ప్రభుత్వాలు బకాయిలు పెడితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు కట్టాల్సిందే. అది నెక్స్ మేము అధికారంలోకి వచ్చినా తప్పదని అన్నారు. రేవంత్ రెడ్డి 10 నెలల్లో 80 వేల కోట్ల అప్పు చేశారు. ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా చేపట్టలేదు. మరి అంత డబ్బు ఎక్కడికి పోయింది.

మన రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లస్ స్టేట్. మనం అన్ని కట్టిన తర్వాత కూడా మిగులు ఉందని భట్టి చెప్పారు. మరీ ఎందుకు ఇంత పెద్ద ఎత్తున అప్పు చేశారో చెప్పాలి. హైడ్రా, మూసీ పేరుతో సృష్టిస్తున్న భయాకన వాతావారణం నుంచి ప్రజలను రక్షించేందుకు బీఆర్ఎస్ కదులుతోంది. త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని అన్నారు.

## స్వచ్ఛ భారత్ నిధులు పెంచాలి

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. బుదవారం న్యూ ఢిల్లీ లో తెల్గాన భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ తెలంగాణకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఎక్కువ కేటాయించాలని..స్వచ్ఛ భారత నిధులు పెంచాలని..చెరువులు బాగు చేయడానికి నిధులు ఇవ్వాలని..స్ట్రాటజిక్ నాళా డెవలప్మెంట్ ప్రోగ్రాం కి నిధులు ఇవ్వాలని కొరినట్లు తెలిపారు. మన ప్రజలు ఇచ్చిన రిప్రజెంటేషన్లను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారు కానీ ఒక్క మంత్రి కూడా మాట్లాడటం లేదు ముఖం చాటేస్తున్నారు. ఏదన్నా అంటే ముఖ్యమంత్రిని కలవమంటున్నారు. అది అందరికీ సాధ్యమా ? అని ప్రశ్నించారు.

ఇప్పుడున్న ఓఆర్ఆర్ కి 40 కిలోమీటర్ల దూరంలో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్తున్నారు. కానీ గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ ప్రాంతంలో కేవలం 28 కిలోమీటర్ల లోపే రీజినల్ రింగ్ రోడ్డును ఫామ్ చేస్తున్నారు. అక్కడ రైతాంగం ఇప్పటికే ప్రాజెక్టుల కోసం, కాలువల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం భూములు కోల్పోయాము, చివరికి అక్కడ వేస్తున్న కరెంటు లైన్ల కోసం కూడా భూములు ఇచ్చి ఉన్న భూమితో బ్రతుకుతున్నాము మమ్మల్ని బికారీలను చేయవద్దు అని ఉద్యమం చేస్తున్నారు. కోటి రూపాయలు ఉన్న భూమికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం మాత్రమే ఇచ్చారు. మళ్లీ రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో తమను రోడ్డు మీద పడవేయవద్దని మా దగ్గరికి వచ్చి రిప్రజెంటేషన్ ఇస్తే..నితిన్ గడ్గరీ గారిని కలిసి వారి బాధను తెలియజేశాను.సంపూర్ణ నివేదిక అందిస్తాము.గడ్గరి గారు మీటింగ్ ఏర్పాటు చేసి దీనికి పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ గారిని కలిశాము.గతంలో కేంద్రం 2 లక్షల 40 వేల ఇళ్లు ఇస్తే కెసిఆర్ ప్రభుత్వం వాటిని కట్టలేకపోయింది. కట్టిన వాటిని కూడా పంచ లేకపోయారు. పంచినవి కూడా స్థానికులకు కాకుండా వేరేవాళ్లకు ఇచ్చారనే అపవాదు ఉంది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఈ దఫా ఎక్కువ సంఖ్యలో రాష్ట్రానికి కేటాయించాలని, అది కూడా నిజమైన పేదవారికి దక్కేలా విధివిధానాలు ఉండాలని మంత్రి గారిని కోరాము. తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో హైడ్రా పేరుతో వేలాదిమందికి నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్ లో వేలచెరువులు మాయమయ్యాయి. ఉన్న చెరువులు కూడా పర్యావరణ సంరక్షణకు విరుద్ధంగా మురికి కూపాలుగా మారాయి. డ్రైనేజీ నీళ్ళతో దుర్గంధపూరితంగా మారాయి. హైదరాబాద్ కు ఉన్నపేరు, గొప్పదనం కాపాడబడాలంటే ఆ చెరువులకు వచ్చే మురికినీళ్ళు డైవర్ట్ చేసి మంచినీటి చెరువులుగా మార్చేందుకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరాము. స్ట్రాటజిక్ నాళా డెవలప్మెంట్ ప్రోగ్రాం కి నిధులు ఇవ్వాలని కొరామన్నారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా అమృత్ నగరాలు, స్మార్ట్ సిటీస్ కింద నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరామన్నారు.కేంద్రం, రాష్ట్రప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించడానికి సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఢిల్లీలో ఒకటి మాట్లాడుతున్నారు గల్లీలో మరొటి మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన నిధులన్నీ ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. సెంట్రల్లీ స్పాన్సర్ స్కీమ్స్ కి రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన వాటా సకాలంలో జమ చేయక పోవడం వలన కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోతున్నాయి.FRBM రుణాలు GSDPలో 25% దాటవద్దు అనే నిబంధన ఉన్నా కూడా రాష్ట్రప్రభుత్వ లెక్కల ప్రకారమే 50% దాటింది. అయినా కేంద్ర ప్రభుత్వాన్ని బధనం చేస్తున్నారు. ఇంతమంది ఎంపీలను గెలిపిస్తే ఏం చేశారని మా మీద ఆడిపోసుకుంటున్నారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమృత్ నగరాలు, స్మార్ట్ సిటీల కింద, హైవేలు, రైల్వే, అర్బన్ హౌసింగ్, అర్బన్ డెవలప్మెంట్ కింద వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తేనే ఆ మాత్రం సోకులు చేస్తున్నారు.. కానీ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు పెట్టే డబ్బులు లేవన్నారు. ఎస్సీ రెసిడెన్షియల్ స్కూలు, ఎస్టి రెసిడెన్షియల్ స్కూళ్లకు బిల్డింగ్ కట్టకపోవడం వల్ల అద్దె భవనాల్లో స్కూలు నడుస్తున్నాయి. వాటికి కిరాయి కట్టకపోవడం వల్ల వాటికి తాళాలు వేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో వంట సామాను పప్పులు ఉప్పులకు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల వారు సరఫరా చేయలేకపోతున్నారు. డైట్ చార్జీలు కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇది సిగ్గుచేటన్నారు. రేవంత్ రెడ్డి డాంబికాలు మాట్లాడటం బుల్డోజ్ చేసేలా మాట్లాడటం పక్కన పెట్టి, భూమ్మీదికి వచ్చి పేద పిల్లలు చదువుకునే రెసిడెన్షియల్ స్కూళ్లలో హాస్టల్స్ లో డైట్ చార్జీలు, కిరాయిలు వెంటనే చెల్లించి అవమానకర పరిస్థితులు లేకుండా చేసుకోవాలని సూచించారు. బ్యాంకు రుణాలు తీసుకొని బిల్డింగ్ కట్టుకున్న వాళ్ళు ప్రతినెలా ఇన్స్టాల్మెంట్ కట్టుకోవాలి కదా. సంవత్సరాల తరబడి కిరాయి ఇవ్వకపోవడం వల్ల వారు పడే ఆవేదనను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇంకా దబాయింపులతో, బెదిరింపులతో నడపలేరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డొల్లతనం దీనితో తేటతెల్లమైంది. మంత్రులు కోపానికి రావడం కాదు భూమికి వచ్చి ఎక్కడున్నాం అని తెలుసుకోవాలి..ఏం చేయాలో ప్లాన్ చేసుకోవాలి. గత ప్రభుత్వం వారిని చూసైనా మీరు బుద్ధి తెచ్చుకోవాలి. ఇప్పటికే గురుకుల పాఠశాలలో నడుస్తున్నాయి ఇంటిగ్రేటెడ్ పేరుతో రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేమీ లేదు. కొత్తవి పెట్టుడు సరే ఉన్న స్కూళ్లను మూసి వేయవద్దని కోరుతున్నాను. వాటిలో సరిపోయే స్టాఫ్ ను, టీచర్లను, వార్డెన్లను ఇవ్వండి. తిండికే డబ్బులు ఇవ్వలేకపోతున్నారు మీరు బిల్డింగ్లు ఏం కడతారు. మాటలు కాదు చేతల్లో చూపించండి. ఈ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయింది, ఎక్కడ కూడా కొత్తగా నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవు. ప్రతి సంవత్సరం 15 నుంచి 20వేల కోట్ల రూపాయలు మౌలిక వసతుల కోసం ఖర్చు చేస్తారు. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు.

## వయానాడ్.. బరిలోకి ప్రియాంక

లెక్కింపు జరుగుతుంది ఈసారి కాంగ్రెస్ పార్టీకి మహారాష్ట్ర, జార్ఖండ్‌తో పాటు వయనాడు పార్లమెంట్ ఉప ఎన్నిక ఎంతో ప్రత్యేకమైందనే చెప్పాలి. ఇందుకు ప్రధాన కారణంగా గాంధీ కుటుంబానికి చెందిన ప్రియాంక గాంధీ ఇక్కడి నుంచి పోటీ చేయనుండటమే. గత సార్వత్రిక ఎన్నికల్లో వయనాడుతో పాటు యూపీలోని రాయ్‌బరేలీ నుంచి పోటీ చేశారు కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ. రెండు స్థానాల్లోనూ భారీ మెజార్టీతో గెలిచారు. ఈ రెండు స్థానాల్లో ఆయన ఏ సీటును వదులుకుంటారనే దానిపై కొద్దిరోజులు సస్పెన్స్ కొనసాగింది. అయితే రాయ్‌బరేలీ సీటు నుంచి ఎంపీగా కొనసాగాలని డిసైడయిన రాహుల్ గాంధీ.. వయనాడు ఎంపీ పదవికి రాజీనామా చేశారు. తాను వయనాడు ఎంపీగా రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన రాహుల్ గాంధీ.. తన స్థానంలో వయనాడు నుంచి పోటీ చేయబోయేది ఎవరనే అంశంపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. తన చెల్లెలు ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. దీంతో వయనాడు కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరు మూడు నెలల కిందటే ఖరారైంది.

సీపీఐ, బీజేపీ తరపున పోటీ చేయబోయేది ఎవరు ?

2019లో అమేథీతో పాటు తొలిసారి వయనాడు నుంచి పోటీ చేశారు రాహుల్ గాంధీ. అప్పట్లో అమేథి నుంచి ఓడిన రాహుల్ గాంధీ.. వయనాడులో మాత్రం భారీ మెజార్టీతో గెలిచారు. 201924 వరకు వయనాడు ఎంపీగానే కొనసాగారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలోని రాయ్‌బరేలీతో పాటు మరోసారి వయనాడు నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. తన సమీప ప్రత్యర్థి అయిన సీపీఐ అభ్యర్థి అన్నీ రాజాగా 3 లక్షల 64 వేల మెజార్టీతో గెలిచారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన సురేంద్రన్‌కు లక్షా 41 వేల ఓట్లు వచ్చాయి. ప్రియాంక గాంధీ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేయబోతున్న నేపథ్యంలో వయనాడు ఉప ఎన్నికపై ఆసక్తి నెలకొంది. ఈసారి వయనాడులో సీపీఐ, బీజేపీ తరపున ఎవరు బరిలో దిగుతారు ? ప్రియాంకకు ఆ రెండు పార్టీ నుంచి పోటీ ఏ విధంగా ఉంటుందన్నది అంశంపై అప్పుడే పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ జరుగుతోంది. ఈసారి పోటీలో ఉండబోయేది ప్రియాంక గాంధీ కాబట్టి.. బీజేపీ ఈ ఉప ఎన్నికను సవాల్‌గా తీసుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఈ ఉప ఎన్నికను అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సో.. వయనాడు బై పోల్ వార్.. ఇంట్రెస్టింగ్ ఫైట్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

## జమ్మూ కశ్మీర్ సీఎంగా ఒమర్


సాధించారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే జమ్మూకి ఏం వస్తున్న ప్రశ్నకు సమాధానం మొదటి రోజే ఇచ్చింది ఒమర్ సర్కారు. నౌషేరా ఎమ్మెల్యేను కేంద్ర పాలిత ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రిగా చేశారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 2024లో నౌషేరా స్థానం నుంచి సురేంద్ర చౌదరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రైనాపై విజయం సాధించారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే జమ్మూకి ఏం వస్తున్న ప్రశ్నకు సమాధానం మొదటి రోజే ఇచ్చింది ఒమర్ సర్కారు. నౌషేరా ఎమ్మెల్యేను కేంద్ర పాలిత ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రిగా చేశారు. 2024 జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ 42 స్థానాల్లో భారీ విజయం సాధించింది. మిత్రపక్షం కాంగ్రెస్‌కు 6 సీట్లు వచ్చాయి. మొత్తంగా NC కాంగ్రెస్ కూటమికి 48 సీట్లు లభించాయి. దీంతో ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మంత్రివర్గంలో చేరేందుకు కాంగ్రెస్ పార్టీ తిరస్కరించింది. దీనికి రెండు కారణాలు ఉన్నాయనే టాక్ నడుస్తోంది. ఒకటి ఒమర్ ప్రభుత్వంలో కాంగ్రెస్ రెండు మంత్రి పదవులు కోరుకుంది. కానీ ఒకటే ఇచ్చేందుకు ఆయన అంగీకరించారు. ఒత్తిడి పెంచేందుకు బయటి నుంచి మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. జమ్మూ కశ్మీర్‌లో 6 సీట్లు మాత్రమే కాంగ్రెస్ గెలుచుకుంది. అందుకే మంత్రిపదవులు తీసుకోకుండా ఉండాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం. రాజకీయ ప్రాయశ్చిత్తం చేస్తోందని అంటున్నారు. రాజకీయంగా తాము ఐక్యంగా ఉన్నామనే సంకేతాలు ఇచ్చేందుకు ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారోత్సవానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే హాజరయ్యారు.

# పేదింటి విద్యార్థులకు నేనుంటా అండగా బిఎల్ఆర్

**జయభేరి, ఉప్పల్ :**

గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని పేదింటి విద్యార్థులకు ఆపన్న హస్తాన్ని అందిస్తూ.. డాక్టర్ కావాలన్న కలలకు ఆర్థిక పరిస్థితులు అడ్డుగా ఉన్న వారిని అందరిని ఆదరిస్తూ వారికి ఐదు సంవత్సరాల MBBS చదువులకు ఉచితంగా ఫీజులు కడుతున్న గొప్ప నాయకుడు మన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి. నాచారం రాఘవేంద్ర నగర్ కు చెందిన మహమ్మద్ కాజా నిరుపేద కుటుంబానికి చెందినవాడు కనీసం సొంత ఇల్లు కూడా లేని నిరుపేద. ఇతని కొడుకు మహమ్మద్ ఓమర్ ఫరూక్ ను ప్రైవేటు స్కూల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక ఏడవ తరగతి నుండి 12వ తరగతి వరకు గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన TMREIS (తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ)లో చదివించాడు ఇంటర్లో 956 మార్కులు సాధించి గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. అనంతరం TMRJC బార్కాస్ లో నీట్ కోచింగ్ తీసుకొని ప్రతిష్టాత్మకమైన NEET ఎంట్రన్స్ లో స్టేట్ ర్యాంక్ 1583 సాధించాడు. వారి ఆర్థిక పరిస్థితులు డాక్టర్ అయ్యేందుకు మళ్ళీ అడ్డుపడ్డాయి అలాంటి సమయంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మహమ్మద్ హోమర్ ఫరూక్ ఇంటికి వచ్చి మొదటి సంవత్సరం ఫీజు 29వేల రూపాయలను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదర్శంగా తీసుకొని నాచారం డివిజన్లోని ఇంకా చాలామంది విద్యార్థులు బాగా చదివి ర్యాంకులు సాధించాలన్నారు పేద విద్యార్థులకు అన్ని రకాలుగా నా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాసా నాయకులు సాయి జన్ శేఖర్, విట్టల్ యాదవ్, రామచందర్, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, వేముల మారయ్య, అజ్మీరి, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, సంజన, యాదగిరి, వెంకట్ రెడ్డి, బాలరాజ్, శేఖర్ గౌడ్, లావణ్య, భాగ్య, మల్లమ్మ, కాలనీవాసులు, ఓవర్ ఫారుక్, బంధువులు పాల్గొన్నారు.

ఫీజు చెక్కు ఇవ్వడానికి విచ్చేయుచున్న ఉప్పల్ శాసనసభ్యులు...





## నీటి సమస్య పరిష్కరించండి

■ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

**జయభేరి, ఘట్కేసర్ :**

ఖైరతాబాద్ లోని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ కార్యాలయంలో ఎండి కే అశోక్ రెడ్డి ఐఏఎస్ ని కలిసి పోచారం మున్సిపల్ పరిధిలోని నీటి సమస్యల పై పలు విజ్ఞప్తులు అందజేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. బుధవారం నాడు ఖైరతాబాద్ లోని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ కార్యాలయంలో ఎండి కే అశోక్ రెడ్డి ఐఏఎస్ ని కలిసి పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గుడా, యంనం పెట్, పోచారం, నారపల్లిలో మిక్స్ డ్ వాటర్ వస్తున్నందున బిల్లులు తక్కువ చేయాలని, బలహీన వర్గాలకు కాలనిలలో, పాత ఉర్లలో పైపు లైన్ లాను కొత్తవి ఎయాలని, ట్యాంకులు కట్టి ఉన్న వాటికి నీరు అందించాలని కోరారు. ఎండి కే అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించరు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగల్లా మహేష్, నాయకులు నార్రి కశయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివాంజనేయ ఆలయ మహిళా కమిటీ ఎన్నిక

■ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి, పద్మారెడ్డి కొత్త కిషోర్ గౌడ్



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ నూతన మహిళా కమిటీ నియామకం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు నూతన మహిళా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో మహిళలు ప్రధాన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ మహిళా కమిటీ చైర్మన్ దొంతిరి రాధిక, వైస్ చైర్మన్ దుగ్యాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కావడపు మాధవి, కోశాధికారి గుణగంటి మంజుల, సహ కోశాధికారి పల్లె స్వప్న,సలహాదారులు గడ్డం చంద్రకళ, గంటోజు అమృత, సింగిరెడ్డి గీత, సింగిరెడ్డి హారిక, పామనుగుల్ల శ్వేత, ఇతర మహిళలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.


ఒంటిపై తెల్లటి అప్రోన్ (కోటు).. మెడలో స్టెతస్కోప్.. 'డాక్టర్ సాబ్'.. 'డాక్టరమ్మా' అనే పిలుపు.. ఇది అరుదైన.. అపురూపమైన అనుభూతి. సామాన్యుడికి కలగనే స్థాయి కూడాలేని ఖరీదైన కోర్సు.. పేదలకు అందని పెద్ద చదువు.. డబ్బున్నోళ్లకు మాత్రమే అందివచ్చే చదువు అది.. ఒకవేళ తమ బిడ్డలను డాక్టర్ చేయాలని సంకల్పిస్తే లక్షలు పోసి ప్రైవేట్‌లో సీటు కొనడం... లేదంటే బ్యాంకు రుణాలు తీసుకొని.. పోగేసిన పదోపరకో ఖర్చుచేసి ఎంబీబీఎస్ చదివించేందుకు విదేశాలకు పంపించాల్సిందే. కానీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో మన పిల్లలకు మనదగ్గరే పైసా ఖర్చు లేకుండా డాక్టర్లయ్యే సువర్ణావకాశం కలిగింది.

## అలాంటి వారికి అండగా ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**



ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు పెద్ద దిక్కుగా పేదింటి విద్యార్థులకు అండగా MBBS సీటు సాధిస్తే చాలు MBBS చదువుకి అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్నారు. డాక్టర్ కావాలనే పేదింటి విద్యార్థుల కలను సాకారం చేస్తున్నడు బండారి లక్ష్మారెడ్డి. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి గారు తన స్వంత నిధులతో BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరుగుతుంది. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని బండారి లక్ష్మారెడ్డి గారు అంటున్నారు. దాదాపు 30 మంది విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. బండారి లక్ష్మారెడ్డి. ఉప్పల్ మాజీ MLA రాజిరెడ్డి అన్న గారి రాజసాన్ని వారసత్వంగా తీసుకున్నా జనం కోసం వచ్చాడు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల బాధలు తెలిసిన నాయకుడిగా చిరు నవ్వే తన ఆయుధంగా నమ్మిన వాళ్ళ కోసం జనం లోకి వచ్చాడు. MLA గా గెలిచి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ ఎంతో మందికి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నాడు.



వ్యాసకర్త: ఆలేటి రమేష్
99487 98982

మౌనం, సహనం, ఓర్పు, చిరునవ్వు తన ఆయుధాలుగా జనం కోసం వచ్చాడు బండారి లక్ష్మారెడ్డి గారు.జీవితంలో అనుకున్నది సాధించడానికి..
సహనంతో ఎదురు చూస్తూ... సహనశీలిగా గుర్తింపు తెచ్చుకుని మనుషుల్లో అత్యుత్తముడిగా ఎదిగి. ఓర్పు గలవాడు మేరుపర్వతంతో పాల సముద్రాన్ని మధించగలవని నిరూపించేలా చేసి ఎంఎల్ఏ గా గెలిచాడు. ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసి గన్మెన్లు వద్దు అని ప్రజలే నాకు గన్మెన్లు అని 119 మంది ఎంఎల్ఏ లో గన్మెన్లు లేని ఏకైక ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి.

## మూసీ సుందరీకరణ, హైడ్రా బాధితులకు అండగా ఉంటాం




■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
■ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ KTRతో ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
■ న్యాయపరంగా మూసీ సుందరీకరణ, హైడ్రా బాధితుల తరపున బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది
■ తెలంగాణ భవన్ కి వచ్చిన హైడ్రా, మూసీ బాధితులకు భరోసా ఇచ్చిన కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్ :**

మూసీ సుందరీకరణ, హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మూర్ఖపు చర్యలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. పేదల ఇళ్లు ఒక్కటి కూడా కూల్చనివ్వమని చెప్పారు. అన్ని పర్మిషన్లు ఉన్న కూడా ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందంటూ ఆయన అన్నారు. బాధితులకు బీఆర్ఎస్ లీగల్ టీమ్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రతిపక్షంగా ఓ వైపు పోరాటం చేస్తూనే... పేద ప్రజల తరపున లీగల్ గానూ ఫైట్ చేస్తామన్నారు. హైడ్రా, మూసీ బాధితులకు లీగల్ గా సాయం చేసేందుకు తెలంగాణ భవన్ లో లాయర్ల బృందం ఉంటుందని కేటీఆర్ చెప్పారు అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు.అన్ని పర్మిషన్లు ఇచ్చి... ప్రజల దగ్గర నుంచి ట్యాక్స్ వసూలు చేసి ఇప్పుడు వాళ్ల ఇండ్లు కూల్చటమనేది దుర్మార్గమని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను ఆదుకుంటుందనుకుంటే ఇళ్లను కూలగొడుతుండటం ఆవేదన కలిగిస్తోందని కేటీఆర్ తో ఆవేదన పంచుకున్నారు.ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని వారికి కేటీఆర్ ధైర్యం చెప్పారు అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.



## స్మశాన వాటిక స్థలం కొరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం

■ ఉపసర్పంచ్ వెన్నెల సన్యాసిరావు

**జయభేరి, పరవాడ :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండగపంచాయతీ వారోత్సవాలు భాగంగా అనకాపల్లి జిల్లా పరవాడ మండలంకు పర్యటనకు విచ్చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు వెన్నెల పాలెం గ్రామపంచాయతీలో సుమారు 86 క్రిస్టియన్స్ కుటుంబాలకు స్మశాన వాటిక కొరకు గతంలో గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసి ఉన్నారని స్థలం లేకపోవడం వలన ఎవ్వరైనా చనిపోతే వారికి చివరి కార్యక్రమాలు చెయ్యడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు అని దీనిపై వెంటనే స్పందించి వారికి స్థలం కేటాయించాలని స్థానిక ఉపసర్పంచ్ వెన్నెల సన్యాసిరావు వారి తరపున ఎమ్మెల్యే రమేష్ బాబు కు వినతి పత్రం అందచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ పల్లాడియం లోహం చోరీ

■ నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులు



**జయభేరి, పరవాడ:**

పరవాడ ఫార్మాసిటిలో రవీంద్ర హరియస్ ఫార్మా కంపెనీలో ఇటీవల చోరీ చెయ్యబడిన కోటి రూపాయలు పైగా విలువైన పల్లాడియం లోహం గురించి కంపెనీ యూనిట్ హెడ్ పరవాడ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం తో గత నాలుగు రోజులు నుంచి పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది సీఐ మల్లికార్జునరావు పరివేక్షణ లో గాలింపు చర్యలు చెపట్టారు చివరకి నలుగురు నిందుతులను తానం గ్రామ స్మశానం దగ్గరలో పట్టుకొని దొంగిలించిన పల్లాడియం లోహం మొత్తమును స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్ట్ చేసారు.పోలీసులు పట్టుకొన్న వారిలో ఇద్దరు ముత్యలమ్మా పాలెం, ఒక్కరు విజయనగరం,అక్కిరెడ్డి పాలెం చెందిన వారీగా గుర్తించారు. ఈ కేసును దొంగతనం జరిగిన నాలుగు రోజుల్లో నిందితుల్ని అరెస్ట్ చేసిన చట్టం ముందు నిలబెట్టిన పరవాడ పోలీసులను స్టేషన్ సిబ్బందిని,సీఐ మల్లికార్జునరావును, ఎస్ఐ రమేష్ ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా తానాం గ్రామానికి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విచ్చేసి గ్రామంలో 25 లక్షల విలువ గల సీసీ రోడ్డు నకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి కన్నూరు దేవి వెంకటరమణ ,మాజీ మండల అధ్యక్షులు పైల జగన్నాధ రావు,మాజీ సర్పంచ్ పైల చంద్ర, మాజీ సర్పంచ్ పైల రామారావు, మాజీ ఎంపీటీసీ పైల పార్వతి, ఉప సర్పంచ్ వర్రీ మంగలక్ష్మీ వసంతరావు,తానం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పైల లలిత, చీపురుపల్లి కృష్ణవేణి, గొరుపూటి సన్యాసినాయుడు, గొరుపూటి సన్యాసిరావు, రొంగల లక్ష్మీదేవి, రొంగల రమ్య, పైల జానకిరావు, చీపురుపల్లి లక్ష్మి, పైల కుమారి, గొరుపూటి సతీష్, వర్రి వెంకటరమణ, కన్నూరు యువసేన సభ్యులు, పైలా యువసేన సభ్యులు మరియు కూటమి పార్టీ నాయకులు, తానం గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు అభినందనలు

■ వెన్నలపాలెం సర్పంచ్, ఎంపీటీసీ



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలంలో వెన్నెల పాలెం, గ్రామానికి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విచ్చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, అలాగే ఎంపీటీసీ అరుణ కుమారి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో సమస్యలు గురించి నేరుగా పెందుర్తి ఎమ్మెల్యే వివరించారు సర్పంచ్ వెన్నెలఅప్పారావు. గ్రామానికి 33 లక్షల. వర్కు ఇచ్చినందున గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు మరియు ఎంపీటీసీ అరుణ కుమారి మరియు పంచాయతీ పాలకవర్గం సభ్యులు మహిళలు తదితరులు అభినందనలు తెలిపారు.

## వాగులో పడిన కారు.. ఏడుగురు మృతి

**జయభేరి, మెదక్:**

శివంపేట మండలం రత్నపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వాగులో కారు పడి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు ,ఇద్దరు బాలికలు వున్నారు. మృతులు పాముబండ తండాకు చెందిన వారిగా గుర్తించారు. ముందుగా కల్వర్టను ఢీకొని కారు కాలువలో పడిపోయింది.



## వర్గల్ లో మంచినీటి సహాయకులకు శిక్షణ

- సిద్దిపేట జిల్లా కార్యనిర్వాహన అధికారి గిరిధర్ (మిషన్ భగీరథ)

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 16 :**

నీటి సరఫరా పథకంలో భాగంగా హ్యాండ్ పంపులపై గ్రామపంచాయతీ పరిధి లోని పనిచేసే నీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ వర్గల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశామని సిద్దిపేట జిల్లా కార్యనిర్వణ అధికారి గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పనిచేసే నీటి సరఫరా సహాయకులు నాలుగు రోజుల శిక్షణలో పాల్గొని తమ నైపుణ్యాన్ని అభివృద్ధిపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, మిషన్ భగీరథ డిఈఈ రాజు, ఏఈఈ శ్రీధర్, ఎంపీఓ ఖలీల్, టిఓటి చారి తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల స్కాలర్షిప్ విడుదల చేయాలి

- సాహసం జిల్లా అధ్యక్షుడు కానుగుల రమణకర్ డిమాండ్



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 16 :**

గత 3 సం"రాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబేర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ ఆర్డిఓ బన్సీలాల్ కు వినతి పత్రం సామాజిక హక్కుల సంఘం(సాహసం) కానుగుల రమణకర్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబేర్స్మెంట్ విడుదల చేయక గత ప్రభుత్వం విద్యార్థులను అనేక ఇబ్బందులు గురిచేసిందని స్కాలర్షిప్ లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల ఆర్థిక భారంతో చదువుకు దూరం అయ్యారని అందుకే విద్యార్థి యువజన లోకం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని పక్కకు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చుకుందన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం కూడా విద్యార్థులకు న్యాయం చేయలని తక్షణమే స్కాలర్షిప్, రియంబేర్స్మెంట్ విడుదల చేయకుంటే తిరిగి మరో విద్యార్థి ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 16 :**

వర్గల్ మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన జిన్నా బాలరాజ్ బుదవారం ఉదయం ప్రమాదవశాత్తు గాయపడి తలకు గాయం కావడంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలి



**దేవరకొండ :**

డీఎస్సీ 2024 ఫలితాల్లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు గురువారం దేవరకొండ ఎంఈఓ మాతృ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్ జాయినింగ్ ఆర్డర్స్ కాపీ ఇచ్చారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తూ వారి భవిష్యత్ తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి బాధ్యతాయుతమైనదని అన్నారు. ఉపాధ్యాయులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి ఆర్ టియు మండల అధ్యక్షులు కొర్ర లోక్య నాయక్, ప్రధాన కార్యదర్శి దారం దామోదర్, ఎస్టిఎఫ్ నాయకులు మొహమ్మద్ ఆబిద్ అలీ, యుటిఎఫ్ అధ్యక్షులు సతీష్,చినముత్యాలు, ప్రేమయా, రాములు, సంపత్ కుమార్, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## త్రీటౌన్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఐజీ ఆశోక్ కుమార్

**జయభేరి, కాకినాడ:**

వార్షిక తనిఖీల్లో భాగంగా కాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఏలూరు రేంజ్ ఐ జి జీ.వి.జి.అశోక్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు,అనంతరం ఐజి అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... మొదట స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించేలా సిబ్బందికి తెలియజేయడం జరిగిందని గంజాయి పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు ఇంటికి ఎల్ హెచ్ ఎస్ సిస్టం ఉపయోగించుకోవాలని సైబర్ నేరాలుపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు..ఈకార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డిఎస్పి రఘువీర్ విష్ణు,త్రీ టౌన్ సిఐ కె వి వి ఎస్ సత్యనారాయణ,ఎస్సైలు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

- ఉచితంగా షుగర్ బీపీ ఈసీజీ 2D ECHO పరీక్షలు
- క్యాంపులో 200 మందికి ఉచిత పరీక్షలు,మందులు అందజేత
- గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- లయన్స్ క్లబ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జాలే నరసింహారెడ్డి అండ్ బ్రదర్స్, వస్కుల సత్యనారాయణ, లకుమారపు మల్లయ్య




**జయభేరి, చందంపేట :**

లయన్స్ క్లబ్ శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం పట్ల సెమినార్లు సైతం నిర్వహించడం గొప్ప శుభ పరిమాణం అని చిత్రియాల శ్రీమంతులు జాలే బ్రదర్స్, లకుమారపు మల్లయ్య అన్నారు. బుధవారం చందంపేట మండలంలోని తెల్దేవర్ పల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జాలే నరసింహారెడ్డి, జాలే తిలక్ రెడ్డిల ఆర్థిక సహకారంతో సేవారత్న అవార్డు గ్రహీత లకుమారపు మల్లయ్య పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి క్రీ.శే లకుమారపు గురువయ్య, క్రీ.శే దొడ్డి సాయన్న మేనమామ జ్ఞాపార్థకం ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ ఉచితమెగా వైద్య శిబిరాన్ని జాలే జాలే నరసింహారెడ్డి, జాలే తిలక్ రెడ్డి పాల్గొని కార్యకమాన్ని ప్రారంభిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెల్దావర పల్లి గ్రామంలో పరిసర ప్రాంతాల ప్రజలు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చందంపేట మండలంలోని ఇలాంటి పెద్ద కార్యక్రమాలు చేపట్టడం ఇది రెండవదని,ఈ రెండిటికీ నేను సహకారం అందించడం చాల సంతోషంగా ఉంది అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు వైద్య సేవలు ఉచితంగా పొందారు. గ్రామంలో చిన్నచిన్న వ్యాధులతో బాధపడుతున్న వారికి సంబంధిత డాక్టర్లచే అవగాహన కల్పించి ఉచిత మెడిసిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి చందు నాయక్, జడ్పిటిసి లచ్చిరాం బుజ్జి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కులా సత్యనారాయణ, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, క్యాంప్ చైర్మన్ చీదెళ్ల వెంకటేశ్వర్లు, కో చైర్మన్ దినేష్, జెడ్ సి వనం బిక్షమయ్య, నీల బుచ్చయ్య, వనం శీను, గాజుల రాజేష్,తిప్పర్తి రుక్మారెడ్డి, కుంచకూరి లక్ష్మణ్, గోవిందు కొండయ్య, లకుమారపు యాదయ్య, మేకల అంజయ్య, కే లక్ష్మయ్య, సుభాష్ నాయక్. రాజు నాయక్, యశోద హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మొదలైన పల్లె పండుగ

# పంచాయతీ వారోత్సవాలు

- ముఖ్య అతిధిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

**జయభేరి, పరవాడ:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అంతా పల్లె పండుగ పేరుతో 14 వ తారీకు నుండి 20వ తారీకు వరకు పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు ఘనంగా జరపాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.గ్రామీణ ఉపాధి హామీ పథకం మ్యాచింగ్ గ్రాండ్స్ తో 4500 కోట్ల తో ప్రతి నియోజకవర్గానికి 25 కోట్ల రూపాయలు పల్లె పండుగ కార్యక్రమానికి కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం పెదముసిడివాడ,కన్నూరు, తానం,భరిణికం,పరవాడ, వెన్నెలపాలెం, గొల్లవానిపాలెం, పి బోనంగి, గ్రామ పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెందుర్తి శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఎప్పుడు కూడా గ్రామాల్లో రోడ్లు వేసింది లేదు అని ఇప్పటి ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున 4500 కోట్లు గ్రామాలకు ఖర్చు చేయడం వచ్చిన 5 నెలల లోనే అమలు చేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని పంచకర్ల అన్నారు గ్రామాలలో ఎవరైతే పనులు త్వరగా పనులు పూర్తి చేస్తారో వారికి గ్రామాలకి నిధులు ఇంకా వచ్చే విధంగా ప్రోత్సహిస్తామని పంచకర్ల అన్నారు. జిల్లా పరిషత్ రోడ్లు గాని, పంచాయతీలోని బీటీ రోడ్లు గాని, సిమెంట్ రోడ్లు గాని ఏ ఒక్కటి కూడా వాటర్ ట్యాంకు, డ్రైన్లు, స్మశాన వాటిక కాంపౌండ్ వాల్సు, బోర్లు అన్ని పనులు సక్రమంగా జరిగేటట్లు రెండు సంవత్సరాలు అన్ని పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం ఎంపీడీవో,ఎమ్మార్వో ,పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన డీఈ, ఏఈ, గ్రామ పంచాయతీల సెక్రటరీలు,సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసి సభ్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు,మూడు పార్టీలకు సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, గ్రామ సీనియర్ నాయకులు, పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఈ యొక్క పల్లె పండగ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలను నియమించాలి

**జయభేరి, హైదరాబాద్ అక్టోబర్ 16 :**

జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొడుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ హనుమంతరావును కలసి వినతి పత్రం సమర్పించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాలలో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

## ఏపీలో రిపోర్ట్ చేయాల్సిందే

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16:**

ప్రస్తుతం ఉన్న రాష్ట్రాల్లోనే కొనసాగేందుకు ప్రయత్నిస్తున్న ఏపీ, తెలంగాణకు కేటాయించిన క్యాడర్ సివిల్ సర్వీస్ అధికారులకు హైకోర్టులో కూడా ఊరట లభించలేదు. డీవోపీటీ ఆదేశాల మేరకు వెళ్లి కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని సూచించింది. మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ విషయంలో ఇచ్చిన ఉత్తర్వులే వీరి విషయంలోనూ వర్తిస్తాయని కేంద్రం తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఐఏఎస్‌లు అయినంత మాత్రాన స్టే ఎలా ఇస్తామని కోర్టు ప్రశ్నించింది. ఐఏఎస్‌లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఐఏఎస్‌లను ఇప్పటికిప్పుడు రిలీవ్ చేయడం కష్టమని కనీసం పదిహేనురోజుల సమయం ఉండాలని అఫిడవిట్ దాఖలు చేసింది. ట్రిబ్యూనల్ కొట్టేస్తే హైకర్టుకు రావడం సరి కాదని కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. సివిల్ సర్వీస్ అధికారులు ఎక్కడ కేటాయిస్తే అక్కడకు వెళ్లి విధి నిర్వహణలో పాల్గొనాలన్నారు. ఆయా రాష్ట్రాల్లో రిపోర్టు చేసిన తర్వాతనే విచారణ చేస్తామని హైకోర్టు స్పష్టం చేయడంతో కేటాయించిన క్యాడర్ రాష్ట్రానికి వెళ్లి రిపోర్టు చేాయల్సిన తప్పని పరిస్థితి ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఏర్పడింది. తెలంగాణ నుంచి ఐఏఎస్‌లు ఏపీ క్యాడర్‌కు వెళ్లాల్సి ఉంది. వారిలో గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ కాట అమ్రపాలి కూడా ఉన్నారు. రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణి ప్రసాద్ ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉంది. ఏపీ నుంచి గరిమెళ్ల సృజన, శివశంకర్, హరికృష్ణ తెలంగాణలో రిపోర్టు చేయాల్సి ఉంది. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో అధికారులను ప్రత్యూష్ సిన్హా కమిటీ విభజించింది. యూపీఎస్సీ రికార్డుల ప్రకారం శాశ్వత నివాసం ఆధారంగా ఏపీ అయితే ఏపీకి.. తెలంగాణ అయితే తెలంగాణకు కేటాయించారు. కొంత మంది కాట అమ్రపాలి తమ శాశ్వత అడ్రస్ ను విశాఖగా పేర్కొనడంతో ఆమెను ఏపీకి కేటాయించారు. కేటాయింపులపై అప్పట్లో క్యాట్ కు వెళ్లి స్టే ఉత్తర్వులు తెచ్చుకుని తమకు నచ్చిన రాష్ట్రాల్లో కొనసాగుతున్నారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీగా పని చేసిన సోమేష్ కమార్ కు కూడా ఏపీ క్యాడరే కేటాయించారు. ఆయన సీఎస్ పదవి నుంచి వైదొలగి ఏపీలో రిపోర్టు చేశారు. తర్వాత వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. అదే తీర్పు ప్రస్తుత ఐఏఎస్‌లకూ వర్తిస్తుంది.

## ప్రవేశ ఎంపిక పరీక్షకు..

# దరఖాస్తుల స్వీకరణ

- నవోదయలో 9,11 తరగతులకు ప్రవేశ ఎంపిక పరీక్షకు.. దరఖాస్తుల స్వీకరణ


**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 16 :**




జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్ లో 2025, 2026 విద్యాసంవత్సరం 9, 11వ తరగతులలో ఖాళీగా వున్న సీట్లలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, చివరి తేదీ ఈ నెల అక్టోబర్ 30వ తేదీ (బుధ వారం)వరకు కలదని ప్రిన్సిపాల్ శ్రీ దాసి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, 2025, 2026 విద్యా సంవత్సరానికి గాను తొమ్మిదవ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో (2024, 25 )8వ తరగతి చదువుతూ 01.05.2010 నుండి 31.07.2012 తేదీల మధ్య జన్మించి ఉండవలెనని, పదకొండవ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో (2024, 25)పదవ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలో చదువుతూ 01.06.2008 నుండి 31.07.2010 తేదీల మధ్యలో జన్మించి ఉండవలెనని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఉచితంగా www.navodaya.gov.in ద్వారా ఆన్ లైన్ లో 30.10.2024 (బుధ వారం)లోగా దరఖాస్తు చేసుకోవాలని శ్రీ దాసి రాజేందర్ కోరారు.

అలాగే వారి తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై వుండాలని, రెండు తరగతుల ప్రవేశ పరీక్ష 08.02.2025 (శనివారం)న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అర్హులైన ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ప్రోత్సహించాలని ఆయన కోరారు.



# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో ఇంటి దొంగల చేతివాటం

- కార్యాలయంలో మాయమవుతున్న విలువైన వస్తువులు
- జిల్లాలు దాటిన సామాన్లు, ట్రాక్టర్ ట్రాలీ, ఫాగింగ్ యంత్రాలు మాయం
- దొంగలకు వెన్ను దన్నుగా నిలుస్తున్న అధికార పార్టీ నాయకులు
- బాద్యులు ఎవరో తెలిసినా చర్యలుకు జంకుతున్న అధికారులు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ లో వింత పరిస్థితి నెలకొంది. విలువైన వస్తువులు మాయమవుతున్నా మాకెందుకు అన్నట్లుగా వ్యవహారిస్తున్నారు ఇక్కడి అధికారులు . ఫలితంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలువైన వస్తువులు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. ట్రాక్టర్ ఇంజన్లు కనబడ కుండా పోవడంతో పాటు, ట్రాలీలయితే ఏకంగా వేరే జిల్లాలో దర్శనమవడం పెద్ద చర్చనీయంశంగా మారింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చేతి వాటంతో ఏకంగా ట్రాక్టర్ ట్రాలీ మాయమై జిల్లాలు దాటించి అమ్ముకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య విభాగంలో దోమల ఫాగింగ్ యంత్రాల లెక్కలతో కూడా తేడా ఉందని సమాచారం! ... సిబ్బందికి అందించే సబ్బులు, నూనెలు వంటి చిన్న వస్తువులలో చేతివాటం ఎంతో? పెద్ద స్థాయిలో అధికారి అండ లేనిదే ఇది సాధ్యమ అని ప్రజల అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఎవరు చేసారో తెలిసినా రికవరీ చేయని వైనం...చర్యలు తీసుకోవటానికి జంకుతున్న కార్పొరేషన్ అధికారి, కారణం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నియోజకవర్గ నాయకులేనా? మరెందుకు చర్యలు తీసుకోవడం లేదు... అడ్డుకుంటున్న నాయకులు ఎవరు? అసలు పాలక వర్గం, అధికారులు ఎం చేస్తున్నట్లు? అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన లేక ఎక్కడి సమస్యలు అక్కడే వదిలేయడంతో... పనుల్లో జాప్యం వల్ల ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ పాలక వర్గం పనుల, విధుల నిర్వహణపై దృష్టి పెట్టాలని, గతంలో ఇక్కడ పనిచేసిన సానిటేషన్ ఇన్స్పెక్టర్ బిల్లుల చెల్లింపులో లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారుల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే అది పునరావృత్తం కాకుండా ప్రస్తుతం కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని బాద్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ని కలసి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, బాలరాజు, వెంకట్, యసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, మల్లం వెంకటేష్, శివరాజు, నాయకులు అక్కల శ్రీను, నాగరాజు, తిరుమలేష్, సోమేశ్, మురళి, కిరణ్ నాయక్, రాధాకృష్ణ, సురేష్, బాలరెడ్డి, రమేష్, పాషా, నర్సయ్య, రామకృష్ణ, సురేందర్ రెడ్డి, అశోక్, సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.







# మహారాష్ట్రలో హోరా హోరి తప్పదా..?

**జయభేరి, ముంబై, అక్టోబరు 16:**

ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. 2019 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పట్లో బీజేపీ, శివసేన కూటమిగా ఎన్నికల్లో పోటీ చేశాయి. శివసేన 56 సీట్లతో రెండో స్థానంలో ఉంది. బీజేపీశివసేన కూటమికి వ్యతిరేకంగా కాంగ్రెస్ఎన్సీపీ కూటమి పోటీ చేశాయి. ఆ సమయంలో ఎన్సీపీ 54 స్థానాలతో మూడో స్థానంలో, కాంగ్రెస్ 44 మంది ఎమ్మెల్యేలతో నాలుగో స్థానంలో నిలిచాయి. అయితే బీజేపీతో కలిసి శివసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఉద్ధవ్ ధాకరే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండేళ్లలో మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో అనేక రాజకీయ భూకంపాలు సంభవించాయి. మొదట శివసేనలో అంతర్గత తిరుగుబాటు వచ్చింది. 2019లో ఉద్ధవ్ ఠాక్రే భిన్నమైన వైఖరిని అవలంబించి కాంగ్రెస్ఎన్సీపీతో కలిసి మహా వికాస్ అఘాడీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. అయితే రెండున్నరేళ్ల తర్వాత ఏక్ నాథ్ షిండే ఎంవీపీని వీడి 40 మంది శివసేన ఎమ్మెల్యేలతో కలిసి తిరిగి బీజేపీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆ సమయంలో మహాకూటమిలో ఆయనను ముఖ్యమంత్రిగా నియమించారు.ఆ తర్వాత అజిత్ పవార్ కూడా 2023లో మహాకూటమిలో చేరారు. ఏక్ నాథ్ షిండే పార్టీని పూర్తిగా చీల్చి బీజేపీతో కలిసి అధికారంలోకి వచ్చారు. ఈ కారణంగా మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం పడిపోయింది. ఏక్ నాథ్ షిండే ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత అజిత్ పవార్ తిరుగుబాటు తర్వాత ఎన్సీపీలో కూడా చీలిక వచ్చింది. అసలు పార్టీలను చీలిక వర్గాలు దక్కించుకున్నాయి. శివసేన పార్టీ గుర్తు ఇప్పుడు ఏక్ నాథ్ షిండే చేతుల్లో ఉంది. అలాగే ఎన్సీపీ గుర్తు అజిత్ పవార్ వద్ద ఉంది. ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్ ఇద్దరూ వేర్వేరుగా పార్టీలను పెట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ వీరు మంచి ఫలితాలు సాధించారు. మహారాష్ట్రలో ఇప్పుడు రెండు కూటముల మధ్య పోరాటం సాగనుంది. బీజేపీ, శివసేన, ఎన్సీపీలు ఓ కూటమిగా.. కాంగ్రెస్, ఎన్సీపీ శరద్ పవర్, శివసేన ఉద్ధవ్ థాకరే పార్టీ మహా వికాస్ ఆఘాడిగా పోటీ చేయబోతున్నాయి. ఈ రెండు కూటముల పోటీ రసవత్తరంగా ఉండనుంది. కాంగ్రెస్ కూటమితో జత కలిసేందుకు మజ్లిస్ కూడా ఆసక్తిగా ఉంది. గత ఎన్నికల్లో మజ్లిస్ మంచి ప్రభావాన్ని చూపించింది.



# ట్యాంపరింగ్ సాధ్యం కాదు

- క్లారిటీ ఇచ్చిన సీఈసీ రాజీవ్‌కుమార్

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 16:**

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలవేళ ఈవీఎం లపై దుమారం మొదైలంది..హర్యానా ఎన్నికల ఫలితాల అనంతరం ఈవీఎంలపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తంచేస్తోంది. బ్యాలెట్ ఎన్నికల కోసం పట్టుబట్టాలంటూ కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.. అయితే.. ఈవీఎం లపై అనుమానాలను కొట్టిపారేసిన సీఈసీ రాజీవ్‌కుమార్..కాంగ్రెస్ ఆరోపణలపై స్పందించారు. మహారాష్ట్ర, జార్ఖండ్, దేశవ్యాప్తంగా ఉప ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన సీఈసీ రాజీవ్ కుమార్.. తమపై నిందలు అర్థరహితం అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల ట్యాంపరింగ్, ఎగ్జిట్ పోల్స్‌పై సీఈసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎగ్జిట్ పోల్స్‌కు శాస్త్రీయత లేదని.. ఎగ్జిట్ పోల్స్ కేవలం అంచనాలు మాత్రమేనంటూ సీఈసీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ ప్రజలను గందరగోళ పరుస్తున్నాయని..వీటిలో ఎన్నికల సంఘం ప్రమేయం ఉండదంటూ స్పష్టంచేశారు. ఎగ్జిట్ పోల్స్ ప్రకటనలో స్వీయ నియంత్రణ అవసరమన్న సీఈసీ.. ఎగ్జిట్ పోల్స్ ఆధారంగా తమపై నిందలు వేయడం అర్థరహితమన్నారు. ఈవీఎంలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనని..సీఈసీ మండిపడ్డరా. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమని.. 6 నెలల ముందే ఈవీఎం మిషన్లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే ఈవిఎంలు ఉపయోగిస్తామని సీఈసీ పేర్కొన్నారు. పోలింగ్‌కు 5రోజుల ముందే బ్యాటరీలు అమరుస్తామని..మూడెంచల భద్రత మధ్య ఈవీఎంలు ఉంటాయన్నారు. నచ్చని ఫలితాలు వచ్చినప్పుడే ఈవీఎంలపై విమర్శలు చేస్తున్నారని.. ఈవీఎంలలో బ్యాటరీలు ఒకేసారి ఉపయోగిస్తామని వివరించారు.. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమంటూ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ తోపాటు..ఓట్ల లెక్కింపు ప్రారంభమైన 1530 నిమిషాలలోపు టీవీ ఛానెల్‌లలో చూపించిన ముందస్తు ట్రెండ్‌లను కూడా నమ్మవద్దని సీఈసీ రాజీవ్ కుమార్ సూచించారు. 9.30 తర్వాత అసలైన ట్రెండ్స్ వెలువడతాయని పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ కారణంగా వక్రీకరణ, స్వీయ ఆత్మపరిశీలన అవసరం అంటూ పేర్కొన్నారు.కాగా.. హర్యానాలో ఓటమి షాక్ నుంచి కోలుకోలేకపోతున్న కాంగ్రెస్, ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై మరింత ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్‌నేత రషీద్ అల్వీ సంచలన ఆరోపణలు చేశారు. ఇజ్రాయెల్‌కు, మోదీకి, EVMకి లింక్ పెట్టి, కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ పొలిటికల్ బాంబింగ్ చేశారు. ఈవీఎం టెక్నాలజీలో ఇజ్రాయెల్‌కు మంచి నైపుణ్యం ఉందని, ప్రధానికి ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఈవీఎంల ఆట ఎక్కడినుంచైనా ఆడవచ్చనీ, ఎన్నికల ముందే బీజేపీ ఇదంతా చేస్తుందని రషీద్ అల్వీ అనుమానం వ్యక్తం చేశారు. కాగా.. కాంగ్రెస్ ఆరోపణలకు కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. ఈవీఎంలపై వివరణ ఇచ్చిన కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్.. ఈవీఎంలలో లోపాలు లేవనీ, 100శాతం సేఫ్ అని చెప్పారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ ఆరోపణలకు బీజేపీ నేత షెహజాద్ పూనావాలా కౌంటర్ ఇచ్చారు. ఎన్నికలకు ముందే ఓటమిని కాంగ్రెస్ అంగీకరించిందని పూనావాలా వ్యాఖ్యానించారు. పేజర్లలా ఈవిఎంలను హ్యాక్ చేయవచ్చని కాంగ్రెస్ అంటోందని తప్పుబట్టారు.. తెలంగాణ, కర్నాటకల్లో గెలిచినపుడు మాత్రం EVMల మీద కాంగ్రెస్ ఆరోపణలు చేయలేదన్నారు.ఓటమి అంచున నిలబడిన కాంగ్రెస్, తమ నాయకుడు రాహుల్‌ను కాపాడటానికే ఈవిఎంలపై నిందలేస్తోందని పూనావాలా విమర్శించారు.

# మళ్లీ అండర్ వరల్డ్ డాన్ శకం ఎవరీ బిష్ణోయ్...

**జయభేరి, ముంబై, అక్టోబరు 16:**



ముంబై అండర్ వరల్డ్ మళ్లీ యాక్టీవ్ అయింది. గతంలో ముంబై చీకటి సామ్రాజ్యాన్ని లీడ్ చేసిన డీకంపెనీ దాదాపు ఫేడవుటైపోవడంతో ఇప్పుడు కొత్త గ్యాంగ్ ఎంటరైంది. అండర్ వరల్డ్‌కి నయా దావూద్ వచ్చాడు. అతను ఉండేది జైల్లో.. కానీ జరిగే హత్యలు జరిగిపోతుంటాయి. కటకటాల్లో ఉండే ఏడు దేశాల్లో నెట్‌వర్క్ మెయింటేన్ చేస్తున్నాడు. ఫైనాన్స్ క్యాపిటల్‌ని గడగడలాడిస్తున్న ఈ కిల్లర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు..? దావూద్‌ని రీప్లేస్ చేయాలనుకుంటున్నాడా..? అతని హిట్ లీస్ట్‌లో ఇంకా ఎవరున్నారు..? ఇదే ఇప్పుడు పోలీసులను ముచ్చెమటలు పట్టిస్తోంది.గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్.. ఉత్తర భారతాన్ని వణికిస్తున్న కొత్త కటౌట్ ఇది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యతో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. గత కొన్నేళ్లుగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. దేశంలో తీవ్ర అశాంతిని నెలకొల్పుతుండటంతో మరోసారి నైన్టీస్ దేశాన్ని వణికించిన అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం గుర్తుకు వస్తున్నాడు. దావూద్ ఇబ్రహీంకు చెందిన డీకంపెనీతో ఎన్ఐఏ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను పోల్చింది. చిన్న చిన్న నేరాలతో నెట్‌వర్క్‌ను విస్తరించిన దావూద్ ఇబ్రహీం లాగే లారెన్స్ బిష్ణోయ్ కూడా ఉగ్రవాద సిండికేట్‌గా పనిచేస్తున్నట్లు ఎన్ఐఏ అనుమానం. డ్రగ్స్ అక్రమ రవాణా, టార్గెట్ కిల్లింగ్స్, దోపిడీ రాకెట్ల ద్వారా దావూద్ ఇబ్రహీం తన నెట్‌వర్క్‌ను విస్తరించి.. ఆ తర్వాత పాకిస్థాన్ ఉగ్రవాదులతో కలిసి డీకంపెనీని ఏర్పాటు చేశాడు. ఇక అదే రకంగా చిన్న చిన్న నేరాలతో మొదలైన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. ప్రస్తుతం ఉత్తర భారతదేశాన్ని శాసిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.పంజాబ్‌కు చెందిన 31 ఏళ్ల లారెన్స్ ప్రస్తుతం సబర్మతి జైల్లో ఉన్నా, తన గ్యాంగ్‌ను నిరాటంకంగా నిర్వహిస్తున్నాడు. కటకటాల వెనక నుంచే తన ముఠాను ఆపరేట్ చేస్తున్నాడు. పొలిటీషియన్లనే కాదు.. బాలీవుడ్‌ను సైతం ఒంటిచేత్తో వణికిస్తున్న నేరగాడు. ఇంటర్మీడియట్ చదివి.. పంజాబ్ యూనివర్సిటీ డీఏవీ కాలేజీలో చేరి.. అక్కడే నేషనల్ రేంజ్ అథ్లెట్‌గా.. స్టూడెంట్ లీడర్‌గా ఎదిగాడు. లా పూర్తి చేశాక గోల్డీ బ్రార్ అనే గ్యాంగ్‌స్టర్‌తో పరిచయం పెంచుకుని, సంఘ వ్యతిరేక శక్తిగా మారాడు. గ్యాంగ్‌వార్‌లో భాగంగా అతడి ప్రియురాలు సజీవదహనం కావడంతో.. అక్కడినుంచి ఇంకా హార్డ్‌కోర్ క్రిమినల్‌గా మారాడు. లారెన్స్ శాకాహారి. తినేది వెజ్ అయినా.. మనుషుల్ని మాత్రం మటన్ కొట్టినట్టు కొట్టి చంపేస్తున్నాడు.2018లో బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ హత్యకు కుట్ర పన్ని.. జాతీయ స్థాయి వార్తలకెక్కాడు బిష్ణోయ్. ఏడు దేశాల్లో నెట్‌వర్క్ నడుపుతున్నాడు. ప్రస్తుతం బిష్ణోయ్ గ్యాంగ్‌లో అనేక ప్రొఫెషనల్ షూటర్లు ఉన్నారు. వీరి నెట్‌వర్క్ పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో విస్తరించింది. లారెన్స్‌ను చంపేందుకు ఢిల్లీలోని గ్యాంగ్‌స్టర్లు ఇంకా కాచుకు కూర్చోవడంతో, అతడిని వివిధ కేసుల్లో కోర్టుకు తరలించడం కూడా పోలీసులకు కత్తిమీద సాముగా మారింది.గతంలో దావూద్‌ను నిర్లక్ష్యం చేసి వదిలివేయడంతో అంతర్జాతీయ ఉగ్రవాదిగా మారాడు. ఇప్పుడు లారెన్స్ బిష్ణోయ్‌ను పట్టుకొని.. జైల్లో పెట్టినా.. బ్యారక్‌ల్లో అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో ఉంటాడని వార్తలు వస్తున్నాయి. అతని గ్యాంగ్‌కు పక్కా స్కెచ్‌తో మెసేజ్‌లు చేరుతున్నాయి. లారెన్స్ బిష్ణోయ్ కి ప్రధాన అనుచరుడిగా సంపత్ నెహ్రా ఉండేవాడు. అతనితో కలిసి 2018లో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హత్యకు లారెన్స్ బిష్ణోయ్ కుట్ర పన్నాడు. లారెన్స్ బిష్ణోయ్ ముఠాలో పేరు పొందిన గన్ షూటర్లు ఉన్నారు. వీరికి పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ లో నెట్వర్క్ ఉంది. లారెన్స్ బిష్ణోయ్ నేరాలకు పాల్పడిన నేపథ్యంలో.. అతనిని చంపడానికి అనేకమంది గ్యాంగ్ స్టర్లు సిద్ధంగా ఉన్నారు. అందువల్ల అతడిని కోర్టుకు తరలించడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం లారెన్స్ బిష్ణోయ్ సబర్మతి జైల్లో శిక్ష అనుభవిస్తున్నప్పటికీ.. తన నేరమయ కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. సోదరుడు అన్మోల్, గోల్డి బ్రార్ లారెన్స్ బిష్ణోయ్ నేరమయ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు.పంజాబ్లో సహజంగానే నేరమయ ముఠాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ముఠాల మధ్య తరచుగా గొడవలు జరుగుతూ ఉంటాయి. ఈ గొడవల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఈ జాబితాలో లారెన్స్ బిష్ణోయ్ సన్నిహితుడు జస్విందర్ ను జైపాల్ భుల్లర్ నాయకుడు నేరమయ ముఠా నాయకుడు హత్య చేశాడు. కాంగ్రెస్ నాయకుడు సిద్దు మూసే వాలా హత్యకు కూడా ఇలాంటి ముఠాలు చేసుకున్న దాడులే కారణం . జస్విందర్ ఒకప్పుడు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ లో పనిచేశాడు. భరత్పూర్ ప్రాంతంలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ విస్తరించడానికి జస్విందర్ పని చేశాడు. అయితే విక్కీ మిదు ఖేడా మరణానికి ప్రతీకారంగా సిద్దు మూసేవాలా ను లారెన్స్ అనుచరులు కాల్చి చంపినట్టు తెలుస్తోంది..లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆయుధాల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులు చెబుతున్నారు.బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ 1998లో కృష్ణ జింకలను వేటాడినట్టు ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ ఆ ఘటన సంబంధించి ఆయనపై కేసు కొనసాగుతోంది. కృష్ణ జింకలను లారెన్స్ బిష్ణోయ్ వర్గం వారు పరమ పవిత్రంగా భావిస్తారు. అయితే వాటిని సల్మాన్ ఖాన్ వేటాడటం లారెన్స్ బిష్ణోయ్ వర్గీయులకు నచ్చడం లేదు. 2018 నుంచి సల్మాన్ ఖాన్ ను వారు టార్గెట్ గా చేసుకున్నారు. 2024 ఏప్రిల్ లో సల్మాన్ ఖాన్ ఇంటిపై కాల్పులు జరిపారు. అంతకుముందు అతడి వ్యవసాయ క్షేత్రం వద్ద నిర్వహించారు. అదే సల్మాన్ ఖాన్ ను మట్టు పెట్టడానికి దాదాపు 25 మందిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సిద్ధం చేసినట్టు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి.జైల్లో ఉన్నా.. అతను ఓ మాజీ మంత్రిని.. అత్యంత కీలక నేతను హత్య చేయించగలిగాడంటే.. చిన్న విషయం కాదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుతం ముంబైలో ఖాళీగా ఉన్న మాఫియా రాజ్యాన్ని ఆక్రమించడానికి ఇతడు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం..!

# ఇక అమరావతి పరుగులే...



**జయభేరి, విజయవాడ, అక్టోబరు 16:**

అమరావతి రాజధానిగా ప్రజలు ఎన్నికల ఫలితాల ద్వారా ఓ స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అయితే ఇప్పుడు అసలు సమస్య గతంలో ప్రభుత్వం అనుకున్న విధంగా అమరావతిని నిర్మించగలదా అని. ఎందుకంటే ఐదేళ్ల పాటు అమరవతి ఎక్కడిదక్కడే ఉంది. అంటే పిచ్చి మొక్కలు పెరిగిపోయి అడవిలా మారిపోయింది. అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే అమరావతిని నిర్వీర్యం అయిపోయింది. మళ్లీ బూడిద నుంచి పైకి లేపాల్సిన బాధ్యత చంద్రబాబుపై పడింది. ఒక్కొక్కటిగా మళ్లీ అమరావతిని ఆయన దారికి తెస్తూ వస్తున్నరు. ముందుగా నిధుల సమస్యను పరిష్కరించుకున్నరు. అమరావతికి అప్పు లేకపోతే నిధులు ఏవైనా ఇప్పటికిప్పుడు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. పదిహేను వేల కోట్లు అందేలా చేస్తామని బడ్జెట్ లోనే హామీ ఇవ్వడంతో అమరావతికి నిధుల సమస్య దాదాపుగా పరిష్కారం అయింది. ప్రపంచబ్యాంక్‌తో ఒప్పందాలే మిగిలాయి. అడ్వాన్సులు కూడా కేంద్రం మంజూరు చేయనుంది. ఇప్పటికే అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ చివరి దశలో ఉంది. మరో సారి టెండర్లు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించడమే మిగిలి ఉంది. డిజైన్ల కోసం నార్మన్ ఫోస్టర్స్ ను వెనక్కి రప్పిస్తున్నారు. గతంలో అమరావతి అభివృద్ధిలో భాగస్వాములు అయిన వారందర్నీ మళ్లీ సంప్రదిస్తున్నారు. 2014లో అధికారంలకి వచ్చిన తర్వాత టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ద్వారా 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించింది. 2016లో సింగపూర్ ప్రభుత్వ సాయంతో కొన్ని సంస్థలు కన్సార్టియంగా ఏర్పడి అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ ఇచ్చాయి. సీడ్ క్యాపిటల్ అభివృద్ధికి ముందుకొచ్చాయి. అసెండాస్ సింగ్ బ్రిడ్జ్ అండ్ సెంబ్ కార్ప్ కార్పొరేషన్ సంస్థలు కన్సార్షియంగా ఏర్పడి సీఆర్‌డీఏతో 2017లో ఒప్పందం చేసుకున్నాయి. ఆదాయంలో 52 శాతం వాటా సింగపూర్ కన్సార్షియం తీసుకుంటుంది. మిగిలింది సీఆర్‌డీఏకు దక్కుతుంది. స్టార్టప్ ఏరియా అభివృద్ధి ద్వారా 1.15 లక్షల కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి దక్కే అవకాశం ఉంటుందని అంచనా వేశారు. ఏటా 8,000 నుంచి 10,000 కోట్ల రూపాయలు పన్నుల రూపేణా ప్రభుత్వానికి చేరతాయని లెక్కలేశారు. కొన్నిపనులు కూడా చేపట్టారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారు. దాంతో అమరావతి ఒప్పందాలకు పూర్తిగ ఎండ్ కార్డ్ పడినట్లయింది. ఇప్పుడు తిరిగి కూటమి ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వ సాయంతో తిరిగి సీడ్ క్యాపిటల్ అభివృద్ధి చేయాలని సీఆర్డీయే సమావేశంలో చర్చించారు. అయితే అప్పట్లో ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన అప్పటి ఈశ్వరన్ ఇప్పుడు అవినీతి ఆరోపణలతో జైలుకు వెళ్లారు. ప్రభుత్వాల్లో నిలకడ లేకపోవడం వల్ల మరోసారి సింగపూర్ అమరావతిక ఒప్పందానికి వస్తుందన్న గ్యారంటీ లేదు. కానీ ఒప్పించాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. సింగపూర్ కన్సార్షియం కూడా వెనక్కి వస్తే అమరావతిని పూర్తి స్థాయిలో పట్టాలెక్కించినట్లే అనుకోవచ్చు.

# మూవీభేరి

## ఇప్పటికీ అలాగే ఉన్నా!


అగ్ర కథానాయిక సమంత నటించిన ‘సిటాడెల్’ వెబ్‌సిరీస్ ట్రైలర్ ఇటీవలే విడుదలైంది. ఇందులో ఆమె గూఢచారి పాత్రలో కనిపించింది. స్పై ఏజెంట్‌గా మారకముందు సినీ నటి కావాలనే ప్రయత్నాలు చేసినట్లు ట్రైలర్‌లో చూపించారు. ఈ సీన్ గురించి ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడింది. ఈ సందర్భంగా తన తొలి సినిమా ‘ఏ మాయ చేశావే’ ఆడిషన్‌ను గుర్తుచేసుకుంది. ‘ఈ సిరీస్‌లో నేను ఆడిషన్ ఇచ్చే ఓ సన్నివేశం ఉంది. అందులో నేను నటనరాని అమ్మాయిగా కనిపించాలి. సింగిల్ టేక్‌లోనే ఆ సీన్ ఓకే అయింది. ఎందుకంటే నేను ఇప్పటికీ యావరేజ్ నటినే (నవ్వుతూ). ఇంకా నటనలో పరిణితి సాధించే పనిలో ఉన్నాను. అయితే నా ఫస్ట్ మూవీ ‘ఏ మాయ చేశావే’ కోసం మాత్రం అద్భుతంగా ఆడిషన్ ఇచ్చాను’ అని చెప్పింది సమంత. తన కెరీర్‌లో ఎన్నో విజయాలు ఉన్నా అవన్నీ టీమ్ ఎఫర్ట్స్ అని ఆమె పేర్కొంది. ‘ఒక సినిమా వెనక ఎంతో మంది నిపుణుల కృషి ఉంటుంది. మంచి టీమ్ ఉన్నప్పుడే మన ప్రతిభ బయటకు వస్తుంది. అదృష్టం కొద్ది నేను ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేశాను’ అని తెలిపింది. ‘సిటాడెల్’ సిరీస్ నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది.



## అబ్బాయిలకు లేని షరతులు అమ్మాయిలకు ఎందుకు ?

దక్షిణాది సినీ పరిశ్రమలో టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు నయనతార. తెలుగు, తమిళ భాషల్లో బిజీ హీరోయిన్‌గా, అత్యధిక పారితోషికం అందుకున్న హీరోయిన్‌గా ఆమెది ఓ రికార్డు. ఇప్పటికీ తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ఇటీవల దక్షిణాదిలో హాయ్యెస్ట్ పెయిడ్ కథానాయికగా ఆమె పేరే వినిపించింది. అయితే మొదట్లో తను సినీ రంగంలోకి వస్తానని అనుకోలేదని, అసలు ఈ రోజు ఇంతటి పేరు, ప్రఖ్యాతులకు నేను అర్హురాలిని అవుతానని ఎప్పుడూ ఊహించలేదని చెబుతూ ఇటీవల ఓ సందర్భంలో తన పాత రోజులను, కెరీర్‌లో మొదటి అవకాశాం ఎలా వచ్చిందో ఓ మ్యాగ్‌జైన్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు నయనతార. మలయాళ దర్శకుడు సత్యన్ అంతిక్కడ్ ఓ వీక్లీ పత్రికలో నా ఫోటో చూసి పిలిపిస్తే వెళ్లాను. హీరో జయరామ్‌తో తను తెరకెక్కించబోయే సినిమాలో నటిస్తావా అని అడిగాడు. వినగానే నాకు నిజమా.. కలా అనిపించింది. నిజానికి నేను సినిమాల్లోకి వస్తానని.. వెళతానని ఎప్పుడూ అనుకోలేదు. నాకు ఈ అవకాశం వచ్చిన సంగతి అమ్మానాన్నలకు చెప్పాను. వాళ్లు ఏ మాత్రం అభ్యంతరం చెప్పలేదు. నీ ఇష్టం అని నాకే నిర్ణయాన్ని వదిలేశారు. సాధారణంగా అమ్మాయిలు నటిస్తామంటే చాలా మంది తల్లిదండ్రులు వద్దని చెబుతారు. సినీ పరిశ్రమ అంటే వెళ్లొద్దని చెబుతారు. అసలు ఇలా ఎందుకో నాకు అర్థం కాదు. నటన కూడా ఒక కెరీరే కదా...ఈ రంగంలో మంచి పేరు సంపాందించుకున్న వాళ్లు ఎంత మంది లేరు. ఈ విషయంలో అబ్బాయిలకు లేని షరతులు అమ్మాయిలకు ఎందుకు? నాకు మాత్రం మా తల్లిదండ్రుల సపోర్ట్ లభించింది. అలా వాళ్ల ప్రోత్సహంతోనే మనసిక్కరే మలయాళ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చాను. ఆ తరువాత అనతి కాలంలోనే కెరీర్‌లో పెద్ద హీరోలతో నటించే అవకాశం వచ్చింది” అంటూ చెప్పుకొచ్చారు నయనతార.





## ‘స్పిరిట్’లో డ్యూయల్ రోల్?

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కనున్న ‘స్పిరిట్’ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రస్తుతం ప్రీపొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా డిసెంబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. కెరీర్‌లో తొలిసారి ఆయన పోలీస్ పాత్రను చేస్తుండటం విశేషం. ఈ సినిమాలో చాలా సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని తెలిసింది. ఇందులో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారని చెబుతున్నారు. ‘బాహుబలి’లో ప్రభాస్ డ్యూయల్ రోల్‌ని పోషించినా.. రెండు పాత్రలు తెరపై ఒకేసారి కనిపించలేదు. ‘స్పిరిట్’ చిత్రంలో మాత్రం రెండు క్యారెక్టర్స్ ఒకేసారి కనిపిస్తాయని చెబుతున్నారు. మరో విశేషమేమిటంటే ఈ సినిమాలో రణబీర్‌కపూర్, విజయ్ దేవరకొండ గెస్ట్ రోల్స్‌లో కనిపిస్తారని అంటున్నారు. వీరితో పాటు ఇద్దరుముగ్గురు స్టార్ హీరోలు ఈ సినిమాలో మెరిసే అవకాశం ఉందని సమాచారం. అయితే ఈ వార్తల్లో నిజానిజాలేమిటో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

## ఉత్తర తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా సెట్

ఉత్తర తెలంగాణమహారాష్ట్ర సరిహద్దు నేపథ్య కథాంశంతో హీరో శర్వానంద్ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సంపత్‌నంది దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ నటిస్తున్న 38వ చిత్రమిది. తాజాగా ఈ సినిమా కోసం 15 ఎకరాల్లో భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. బుధవారం భూమి పూజతో సెట్ వర్క్‌ను మొదలుపెట్టారు. ఉత్తర తెలంగాణ సంస్కృతిని, గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా సెట్‌ను తీర్చిదిద్దబోతున్నారు. కళా దర్శకుడు కిరణ్ కుమార్ నేతృత్వంలో ఈ సెట్‌కు రూపకల్పన చేస్తున్నామని, ఇందులో ప్రధాన తారాగణంపై కీలక ఘట్టాలను చిత్రీకరిస్తామని మేకర్స్ తెలిపారు. 1960 దశకంలో నడిచే పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఇదని, ప్రేక్షకుల్ని ఆనాటి కాలంలోకి తీసుకెళ్తుందని, హీరో శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపిస్తారని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచనదర్శకత్వం: సంపత్‌నంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com